అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 22 మార్చి 2024 పేజీలు : 04

హంస వాహనంపై శ్రీవారి విహారం

హంస వాహనంపై భక్తులకు దర్శనం ఇస్తున్న శ్రీవారు

కదిరి, మార్చి 21 ప్రభాతవార్త

ప్రముఖ ప్రసిద్ధి గాంచిన ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారు హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నిత్య పూజ, హోమం అనంతరం శ్రీవారిని మడ వీదుల్లో ఊరేగించారు. సంధ్య సమయంలో శ్రీవారు జ్ఞాన నరసింహుడుగా హంస వాహనంపై తిరవీధుల్లో విహరించారు. కళ్యాణోత్సవం అనంతరం మొదటి రోజు శ్రీవారు తిరువీధుల్లో విహరించడానికి బ్రహ్మదేవుడు తన వాహనమైన హంసను నరసింహుడికి వాహనంగా మారుస్తారని భక్తుల నమ్మకం. దీంతో మరోప్రాసత్స్యం కూడా ఉంది. హంస పాలను నీటిని ఎలా వేరు చేస్తుందో.. అలాగే మహా విష్ణువు అవతారమైన నరసింహుడు భక్తుల్లోని మంచి, చెడులను వేరు చేసి మంచిని మాత్రమే స్వీకరిస్తారని భక్తుల నమ్మకం. శ్రీవారిని దర్శించుకోవడానికి పట్టణం నుంచే కాక వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున భక్తులు విచ్చేశారు. ఈ ఉత్సవానికి ఉభయ దారులుగా రాజ్‌గోపాలశెట్టి, కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

నేడు సింహ వాహనంపై.. : శ్రీఖాద్రి లక్ష్మీనరసింహుని బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు శుక్రవారం స్వామివారు సింహ వాహనంపై తిరువీధుల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

రథోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలి

- పోలీసులు భక్తి భావంతో విధులు నిర్వహిస్తూ, భక్తులతో మర్యాద పూర్వకంగా మెలగాలి
- ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు
- లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎస్పీ మాధవ్‌రెడ్డి

స్వామివారి చిత్రపటాన్ని ఎస్పీ దంపతులకు అందజేస్తున్న అర్చకులు

కదిరి, మార్చి 21 ప్రభాతవార్త

కదిరి పట్టణంలో జగరుగుతున్న శ్రీఖాద్రి లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు భద్రతాపరమైన ఎలాంటి ఆటంకాలు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ ఎస్‌వి మాధవ్‌రెడ్డి ఆదేశించారు. గురువారం ఎస్పీ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిని వేదండితులు ఎస్పీ దంపతులకు స్వాగతం పలికారు. అనంతరం డిఎస్‌పి శ్రీలత, సిఐలతోపాటు, సమావేశమై, సమీక్ష నిర్వహించారు. భద్రతాపరమైన ఎలాంటి ఆటంకాలు లేకుండా బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, అధికారులకు సూచించారు. గత అనుభవాలను పోలీసు దృష్టిలో ఉంచుకుని ఈ బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చయాలన్నారు. బందోబస్తు విధులను గురించి అధికారులకు జిల్లా ఎస్పీ దిశ నిర్దేశం చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. 15 రో జులపాటు ఈ బ్రహ్మోత్సవాలు జరుగనుండగా 30న రథోత్సవ వేడుకలకు జరుగనున్న నేపథ్యంలో ఈ వేడుకలకు పెద్ద ఎత్తున తెలుగు రాష్ట్రాల నుండేకాక కర్ణాటక, తమిళనాడు నుంచి వేలాది మ ంది భక్తులు తరలిరానున్నారన్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాం కలగకుండా భద్రతాపరమైన అన్ని ఏర ్పాట్లను చేసి సులభంగా స్వామివారిని దర్శినం చేసుకుని, క్షేమంగా తిరిగి వెళ్లే లాగా తగిన భద్రతను కల్పించే బాధ్యత మనదేనన్నారు. రథోత్సవ వేడుకల సందర్భంగా అశేష జనవాహిని దేవుని దర్శనం సమయంలో తొక్కిసలాటలు జరగకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ శ్రీలతతోపాటు, సిఐలు పుల్లయ్య, వెంకటేశ్వర్లు, మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

గొంతెండుతున్న గ్రామాలు

- గ్రామాల్లో తాగునీటి ఎద్దడి
- తాగునీటి కోసం పొలాలకు
- శాశ్వత పరిష్కారం ఏదీ
- వేసవికి ముందే తాగునీటికి కటకట

నీటికి ఇబ్బందులు పడుతున్న మురడి గ్రామస్థులు

డి.హీరేహాళ్, మార్చి 21 ప్రభాతవార్త:

వేసవితాపం తీవ్ర రూపందాల్చక ముందే గ్రామీణుల గొంతెండుతుంది. గుక్కెడు తాగునీటి కోసం పలు గ్రామాల ప్రజలు పొలాలను ఆశ్రయిస్తున్నారు. పోనిలే పొలాల్లోనైనా పూర్తిస్థాయిలో నీరు లబిస్తాయనుకుంటే గత ఏడాది తీవ్ర వర్షాభావంతో పొలాల్లోని వ్యవసాయ బోర్లల్లో భూ గర్భజలాలు అడుగంటుతున్నాయి. దీంతో ప్రజలు తాగునీటి కోసం పనులు వదులుకొని పరుగులు తీస్తున్నా, అటు అధికారులు, ఇటు ప్రజా ప్రతినిధులు ప్రజల దాహం తీర్చడంలో విఫలమౌతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బిందెడు తాగునీటి కోసం గంటల కొద్ది వేచి చూడాల్సిన దౌర్భాగ్యం దుస్థితి అనంతపురం జిల్లాలో కర్ణాటక సరిహద్దున ఉన్న డి.హీరేహాళ్ మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఈ దుస్థితిని ఎదుర్కొంటున్నారు. మండల పరిధిలోని మురడీ, ఎం.హనుమాపురం, నాగలాపురం, ఓబుళాపురం, మడెనహాళ్లి తదితర గ్రామాల్లో ప్రజలు తాగునీటి కోసం కంటతడి పెడుతున్న దయనీయ స్థితి నెలకొంది. మార్చి నెలలోనే ఇలాంటి తాగునీటి కష్టాలు ఎదురవుతుంటే మరో రెండు నెలలు అంటే వర్షాకాలం ప్రారంభం అయ్యేదాకా ఈ దుర్భర పరిస్థితులను ఎదుర్కోవడం ఎలాగని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తీవ్రతరం దాల్చేలా ఉందని, తాగునీటి కోసం పలు గ్రామాల్లో తాగునీటి యుద్ధాలతో పోలీస్‌స్టేషన్ దాకా వెళ్లే పరిస్థితులు నెలకొనేలా ఉన్నాయని ఆయా గ్రామాలకు చెందిన పలువురు వ్యక్తులు వాపోతున్నారు. తాగునీటి తీవ్రత అధికంగా ఉన్న గ్రామాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణ చర్యలు చేపట్టి తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా దృష్టిసారించి నీటిసౌకర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయా గ్రామాల ప్రజల కోరుతున్నారు. సకాలంలో మాకు తాగునీరు అందించకపోతే ఎన్నికల ప్రచారానికి వచ్చే ప్రజా ప్రతినిధులను మా గ్రామాల్లో ప్రచారం చేయనివ్వమని మురడి, హిర్దాలప్పదొడ్డి, ఎం.హనుమాపురం ఎస్సీ కాలనీ, ఓబుళాపురం తదితర గ్రామాల ప్రజలు హెచ్చరిస్తున్నారు. డి.హీరేహాళ్ మండలంలోని గొడిశెలపల్లి గ్రామ సమీపంలోని హెచ్‌ఎల్‌సి వద్ద సత్యసాయి తాగునీటి పథకం ఏర్పాటుచేసిన మండల ప్రజలకు తాగునీరు అందడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం ద్వారా మండల పరిధిలోని చివరి గ్రామాలు కర్ణాటక సరిహద్దున ఉన్న హెచ్‌ఎస్ తాండ, హెచ్.సిద్దాపురం, మలపనగుడి, లక్ష్మీపురం, మడేనహాళ్లి, లింగమనహాళ్లి గ్రామాల వరకు తాగునీరు అందించాలన్న ఉద్దేశంతో ప్రస్తుత ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ప్రారంబించిన పథకం మధ్యలోనే ఆగిపోయి మూలన పడింది. దీంతో తమకు తాగునీరు అందడం కలగానే మిగిలిపోతుందని, ఇక తాగునీటి కోసం సమీపంలోని కర్ణాటక ప్రాంతం బళ్లారి తదితర పట్టణాల నుండి కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొన నుందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి గ్రామాల్లో తాగునీటి బోరున్ల తవ్వించి తాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టి కార్యరూపం దాల్చేలా తక్షన ప్రయత్నం చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎం.హనుమాపురంలో తాగునీటి కోసం మహిళలు ఇబ్బందులు

అధికారుల దృష్టికి తీసుకెళ్లా.... ఎంపిటిసి గంగాధర

మురడి గ్రామంలో తాగునీటి కష్టాలను తొలగించాలని ఆ గ్రామ ఎంపిటిసి గంగాధర పలుమార్లు సర్వసభ్య సమావేశాల్లో ఎంపిడిఓ, ఆర్డబ్ల్యుఎస్ జేఈల దృష్టికి తీసుకెళుతున్న సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పడకేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటటి విషయమై జేఈ దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ప్రతిపాదనలు పంపామని కొన్ని గ్రామాలకు నిధులు మంజూరయ్యాయని, నామినేటెడ్ పనులను చేయించేందుకు సిద్దంగా ఉన్నామని, టెండర్ వర్కులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదన్న సమాధానం చెబుతున్నారని ఎంపిటిసి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల్లో తాగునీటి కోసం తారుగుబాటు చోటు చేసుకోక ముందే సమస్యను పరిష్కరించాల ని ఎంపిటిసి అధికారులను కోరారు.

తాగునీటి సౌకర్యం కల్పించాలి.. రామకృష్ణ

తాగునీటి కోసం నానా తంతాలు పడుతున్నామని ంతో జు వేకువజామునే బిందెలు పట్టుకుని నీటి కోసం పరుగులు తీస్తున్నామని అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే తాగునీటి సౌకర్యం కల్పించాలని మురడి, హిర్దాలప్పదొడ్డికి చెందిన రామకృష్ణ తెలిపారు. విద్యుత్తు కోతలతో పొలాల వద్ద కూడా తాగునీరు లభించడం లేదని, పంటలకు సాగునీరు తక్కువ వస్తున్నాయని పలువురు రైతులు తాగునీరు ఇచ్చేందుకు ఇబ్బంది పడుతున్నారన్నారు. అధికారులైనా మా సమస్యను అర్థం చేసుకొని తక్షణం తమకు తాగునీరు అందించి సమస్యను పరిష్కరించాలని తాగునీటి ఎద్దడిని నివారించాలని ఆయన కోరారు.

వాలెంటీర్లంటే ప్రతిపక్షాలకు ఎందుకంత భయం

- ఎవరెన్ని కుట్రలు చేసినా మరోమారు వైసీపీదే విజయం - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, మార్చి 21 ప్రభాతవార్త

నిస్వార్థంగా పని చేస్తున్న వాలెంటీర్లు అంటే ప్రతిపక్ష పార్టీలకు ఎందు కంట భయమని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. నగరంలోని 27వ డివిజన్‌లో ఇంటింటికి వైసీపీ కార్యక్రమంలోభాగంగా స్థానిక కార్పోరేటర్ వెంకట రమణతోకలిసి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని వివరించి రానున్న ఎన్నికల్లో మరోమారు వైసీపీ ఓటువేసి గెలిపించాలని ప్రజలనుకోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ, కార్యక్రమాలతో ప్రజ లంతా వైసీపీ వెంటే నడుతుస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఏకపక్షంగా వైకాపాకు ఓటు వేసేందుకు ప్రజలు సిద ంగా ఉన్నారన్నారు. వైకాపాను చూ స్తుంటే ప్రతిపక్షాలకు భయం పట్టుకుందన్నారు. ప్రధానంగా కోవిడ్ వంటి విపత్తులో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వాలెంటీర్లు ప్రజలకు సేవ చేసిన తీరును ప్రజలతా గుర్తు చేసుకుంటున్నారన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా అర్హతప్రామాణికంగా వాలెంటీర్లు సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు చేర్చి ప్రజా మన్ననలు చూరగొన్నారన్నారు. జన్మభూమి కమిటీలంటే అవినీతికి నిదర్శనంగా, వాలెటీర్లు అంటే సేవలకు ప్రతిరూపంగా ప్రజలు భావిస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికల్లో ఓడిపోతామన్న భయం తో ఎన్నికల ప్రచారం వార్డు వాలెంటీర్లు, స్టోర్ డీలర్లు పాల్గొంటున్నారని తమ అనుకూల మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. సేవా దృక్పథంతో విధుల్లోకి వస్తున్న వాలెంటీర్లు మరోమారు సీఎం జగన్ నాయ కత్వాన్ని కోరుకుంటూ అవస రమైతే కొంత కాలం తమ సేవను సైతం వదులు కుని వైసీపీ ప్రచారానికి తాము సిద్ధమని స్వచ్ఛంద ంగా వాలెంటీర్లు ముందుకు వస ున్నారన్నారు. వాలె ంటీర్లను భయభ్రాంతులకు గురి చేసే రీతిలో ఎల్లో మీడియా తోడ్పాటుతో విపక్షాలు చేస్తున్న కుట్రలు ప్రజలు ఓ టు ద్వారా ప్రతిపక్ష పార్టీలకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎవరెన్ని కుట్ర లు చేసినా రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి 175 నియోజకవర్గాల్లో గెలు పొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో పలువురు ప్రజా ప్రతి నిధులు వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నా రు. కార్యక్రమంలో నగరమే యర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహి త్య, కొగటం విజయ భాస్కర్‌రెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ అశ్వర్థనాయక్, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్‌డైరెక్టర్ గౌస్‌బేగ్, బిసి సెల్ రీజనల్ కోఆర్డినేటర్ రమేష్‌గౌడ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు సైఫుల్లా బేగ్, ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, శ్రీదేవి, కొర్రపాడు హుస్సేన్‌పీరా, జెసిఎస్ జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, జెసిఎ స్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, వైస్ చైర్మన్ ఓబరెడ్డితోపాటు పలువురు కార్పోరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

– మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి

పుట్టపర్తి టౌన్ మార్చి 21 ప్రభాతవార్త

ఎన్నికల్లో అరాచక పాలన అంతమొందించడానికి కూటమి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం టిడిపి కార్యలయంలో టిడిపి, జనసేన నాయకుల, కార్యకర్తల సమన్వయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లెతో పాటు కూటమి అభ్యర్థి పల్లె సింధేరరెడ్డి, పివికెకె విద్యాసంస్థల చైర్మెన్ పల్లె వెంకటకృష్ణకిషోర్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా ఈ ఎన్నికలలో పొరాడాల్సి ఉందన్నారు. వైసీపి దొంగ ఓట్లతో, బెదిరింపులతో, డబ్బు, మద్యపానం తో అధికారం కోసం ప్రాకులాడితోందని వీటిని ఎక్కడికక్కడ నియంత్రించాలని తెలిపారు. ఈ వైసీపి దుష్టపాలనకు చరమగీతం పాడాలని, ఓటర్లకు మ్యేనిఫాస్టోలోని అంశాలను ఓటర్లకు వివరించాలని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వినర్‌లు రామాంజినేయులు, విజయ్‌కుమార్, మైలశంకర్, వలపు శ్రీనివాసులు, రామకృష్ణ, మలిరెడ్డి, జైచంద్ర, జనసేన కన్వినర్‌లు మేకల ఈశ్వర్, జయరాం, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పల్లె రఘునాథ్‌రెడ్డి,

ఎన్ని పార్టీలు కలిసిన వైసీపిదే మళ్లీ అధికారం - ఎమ్మెల్యే

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

కొత్తచెరువు మార్చి 21 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర సర్వముఖాభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని కూటమితొ ఎన్ని పార్టీలు కలిసిన ఒరిగేదేమీ లేదు మేమే అధికారంలోకి వస్తామని పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండల కేంద్రంలోనొ బీసీ కాలనిలో నెహూనగర్‌లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల వైసీపి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్దఎత్తున పాల్గొని డప్పు వాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రంలో మేనిఫెస్టోను జగనన్న దైవంగా భావించి మేనిఫెస్టోలో ఉన్న అన్ని పథకాలను దాదాపు 95శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిలకు అన్ని వర్గాల వారి అభ్యున్నతి కోసం పాటుపడుతూ వారికి రాజకియ ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. ఇంటింటికి వెళ్లి వృద్ధులను, మహిళలను యువకులను పలువురు ఆప్యాయంగా పలకరిస్తూ జగనన్నని మరోసారి ఆశీర్వదించండి మే13వ తేదీ జరగబోవు ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకి ఓటు వేసి అఖండ మెజారిటితో గెలిపించాలని ప్రజల అభ్యర్థించారు. మీ కుటుంబంలో ఏ ఒక్కరికి మంచి జరిగిన జగనన్నకు మీ బిడ్డ శ్రీధర్ అన్నకు అండగా నిలవాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాధా నాగరాజు, ఎంపిపి గాయత్రిరెడ్డి, అప్పరెడ్డి, జడ్పిటీసి గంగాదేవి శంకర్, అగ్రిబోర్డు చైర్మెన్ అవుటాల రమణారెడ్డి, కన్వీనర్‌లు జగన్మోహన్‌రెడ్డి, వడ్డే భాస్కర్ వాల్మికి శంకర్, అంగడి సోమశేఖర్‌రెడ్డి, సత్తి సర్పంచులు, ఎంపిటీసీలు, వైసీపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటిని వృథా చేయకుండా వాడుకుందాం

- నేటి ప్రపంచ నీటి దినోత్సవ సందర్భంగా ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి

అనంతపురం, మార్చి21 ప్రభాతవార్త

తాగునీటిని వృథా చేయకుండా వాడుకుందామని, ప్రపంచ నీటి దినో త్సవం సందర్భరంగా నగర ప్రజలకు నగరపాలక సంస్థ కమిషనర్ వై.మే ఘస్వరూప్ విజ్ఞప్తి చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఛాంబర్‌లో ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రప ంచ నీటి దినోత్సవంను మార్చి 22న జరుపుకునే వార్షిక కార్యక్రమం. మంచి నీరు, పారిశుద్ధ్యం ప్రాముఖ్యతపై దృష్టి సారించడానికి, నీటి వనరుల స్థిరమైన నిర్వ హణ కోసం యునైటెడ్ నేషన్స్ (యు.ఎన్) నియమించిన రోజే ఈ నీటి దినో త్సవమన్నారు. ఈ ఏడాది ప్రపంచ స్థాయిలో శాంతి, సహకారాన్ని పెంపొం దించడంలో 'శాంతికోసం నీటి పరపతి' థీమ్‌తో ఈ ఏడాది నిర్వహించబోతు న్న నీటి విలువను తెలుసుకోవడానికి, నీటిని వృథా చేయకుండా అవగాహణ కల్పించడానికి ఈ నీటి దినోత్సవాన్ని నిర్ణయించారన్నారు.

నగరపాలక సంస్థ కమిషనర్ వై.మేఘస్వరూప్

ఈ దినాన్ని పురస్కరించుకుని నగరంలోని అన్ని పాఠశాలల్లో నీటి యొక్క ఆవశ్యకతపై వ్యా, పెయింటింగ్ వ్యాస, వక్తృ త్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా నీటి శుద్ధి చేసే విధానాన్ని శ్రీకృ ష్ణదేవరాయ పాఠశాల విద్యా ర్థులను ముద్దలాపురం వద్ద వున్న ఫిల్టరేషన్ ప్లాంట్‌కు తీసుకెళ్లి అవగాహన పెంపొంది ంచ డానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నగర ప్రజలు నీటిని వృథా కాకుండా అరికట్టాలని, ఎక్కడైనా వృథాగా నీరు పోతుంటే సంబంధిత అధికారులకు తెలియజే యాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

02ATP27_02ATP27.qxd 21-03-2024 PM 10:44 Page 1

సురేంద్రబాబును కలిసిన స్వర్ణకారులు

- కిడ్నీ బాధితుడు గిరీష్‌కు వైద్యం అందిస్తామని హామీ

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 21 ప్రభాతవార్త

సురేంద్రబాబుతో స్వర్ణకారులు

పట్టణంలోని స్వర్ణకారులు టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబును బిహెచ్‌కె రాంగోపాల్ ఆధ్వర్యంలో కలిశారు. గిరీష్ అనే వ్యక్తి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారని ఆదుకోవాలని వారు అమిలినేని సురేంద్రబాబు కోరారు. వెంటనే స్పందించిన అమిలినేని వారికి వైద్యం చేయిస్తామని హామీ ఇచ్చారు. అడిగిన వెంటనే స్పందించినందుకు స్వర్ణకారులు హర్షం వ్యక్తం చేశారు. తెల్లవారు జాము నుండే ప్రజలు వివిధ సమస్యలు మీద అమిలినేనికి వన్నివించేందుకు బారులు తీరుతున్నారు. వారి సమస్యలు కూడా ఓపిగ్గా సురేంద్ర బాబు విని సమస్య పరిష్కారం కోసం ఆయన చర్యలు తీసుకుంటున్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్న బొలెరో..

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 21 ప్రభాతవార్త

ప్రమాదంలో మృతి చెందిన గోపాల్



ప్రమాదంకు గురైన బొలెరో వాహనం

తండ్రి ఇద్దరు కుమారులు వస్తున్న ద్విచక్ర వాహనాన్ని బొలెరో వాహనం ఢీ కొంది దీంతో ఒక కుమారుడుకి కాలు విరిగింది. మరో కుమారుడికి స్వల్ప గాయాలు తగిలాయి. వివరాల మేరకు.. కంబదూరు మండలం ఎగువపల్లి గ్రామానికి చెందిన గోపాల్ బ్రతుకు తెరువు కోసం పట్టణంలో స్థిరపడి టైలర్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రెండు నెలల క్రితం పార్వతి నగర్‌లో కొత్త ఇల్లు కట్టించాడు. ఇద్దరు కుమారులతో కలిసి ఇంటికి వస్తున్న తరుణంలో పట్టణంలోని కరెంట్ ఆఫీస్ వద్ద బొలేరో రూపంలో చావు పలకరించింది. గో పాల్ మృతి చెందగా ఒక క ఉమారుడికి కాలు విరిగింది. నాన్న అని ఏడుపులు ఆసుపత్రిలో అక్కడున్న వారిని కంట తడిపెట్టించి, ఇంకో కుమారుడు స్వల్ప గాయాలయ్యాయి. ఆ కుటుంబం మొత్తం విషాదం చోటు చేసుకుంది.

స్వర్గీయ కీర్తిశేషులు కామ్రేడ్ నాగిరెడ్డి సోదరి కాపు లక్ష్మమ్మ మృతికి నివాళులు

శెట్టూరు, మార్చి 21 ప్రభాతవార్త

నివాళులు అర్పిస్తున్న దృశ్యం

స్వర్గీయ కీర్తిశేషులు కామ్రేడ్ నాగిరెడ్డి సోదరి అయిన కాపు లక్ష్మమ్మ నిన్నటిదనం అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకున్న బసాపురం గ్రామ సిపిఐ నాయకుల సమాచారం మేరకు ఈ రోజు ఆమె మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈమె బసాపురం నాగిరెడ్డి సోదరిమణి ఈమెను కంబాలపల్లి గ్రామం స్వర్గీయ మాజీ సర్పంచ్ అయ్యప్పరెడ్డికి ఇచ్చి వివిధ చేసినారు ఈమెకు ఇద్దరు క ఉమారులు ఒక కుమార్తె గలరు ఇద్దరు కుమారులు శ్రీనివాసులు రెడ్డి మంజునాథ్ రెడ్డి ఈమెకి ఇద్దరు కుమార్తెలు బికె లలితమ్మ పద్మావతమ్మ కలరు ఈమె వీరి సొంత నివాసం అయినటువంటి బసాపురం నాగిరెడ్డి పేద ప్రజల కోసం చేస్తున్నప్పుడు ఈమె చాలా కష్టపడ్డది వీళ్ల కష్టపడ్డది కృష్టార్థం ఉంచుకొని బసాపురం ప్రజలు ఇప్పటికి కూడా నాగిరెడ్డి కుటుంబం అంటే చాలా గౌరవంగా చూస్తారు. ఈమె కూడా కంబాలపల్లికి వచ్చిన కూడా ఇక్కడ పెళ్లి చేసుకున్న ఈమె భర్త అయినటువంటి స్వర్గీయ అయ్యప్ప రెడ్డిగారు సంవత్సరాలపాటు లక్ష్మంపల్లి పంచాయితీ సర్పంచుగా పని చేశారు. వీరి కుమారుడు మంజునాథ్‌రెడ్డి కూడా ఐదు సంవత్సరాలపాటు లక్ష్మంపల్లి పంచాయితీ సర్పంచుగా పనిచేశారు. ఎవరుకనిపించినా లక్ష్మమ్మ మనస్ఫూర్తిగా పేరు పెట్టే పలకరించే వ్యక్తి. ఈమె చనిపోవడం చాలా బాధకరమని బారత కమ్యునిస్టు పార్టీసిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెలియజేశారు. కుందుర్పి మండలకార్యదర్శి శివలింగప్ప వై.గోపాల్ డి మహాదేవ్ బసాపురం రవికుమార్, బసాపురం రఘువీరప్ప, మాలమంజుతదితరులు పాల్గొన్నారు.

పదవి విరమణ పొందిన ఉద్యోగిని ఘనంగా సన్మానించిన సిబ్బంది, గ్రామస్తులు

శెట్టూరు, మార్చి 21 ప్రభాతవార్త

పదవి విరమణ పొందిన ఉద్యోగిని సన్మానిస్తున్న దృశ్యం

శెట్టూరు మండలం అనుపల్లి స్థానిక విద్యుత్ ఉప కేంద్రంలో పని చేస్తున్న పెరుగు రామప్ప నేడు పదవీ విరమణ సందర్భంగా పనిచేస్తున్న తోటి సిబ ్బంది, గ్రామస్తు లు, రైతులు వారికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ.. ఇన్ని రోజులు ఇక్కడ అందరితో కలిసి పని చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ జైకృష్ణ, ఉద్యోగులు లైనింగ్ ఇన్స్‌పెక్టర్ పి.వెంకటపతి, ప్రకాష్, మహేష్, రాముడు, సోమనాథ్, రవికుమార్, మధు, హరి, రహంతుల్లా, కొమ్ము, నారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ బాలాజీ, గ్రామస్తులు, సతీష్, కృష్ణప్ప, మంజు, సురేష్, శివ పాల్గొన్నారు.

కేజీబీవీల్లో ప్రవేశాలకు నోటీఫికేషన్

కంబదూరు,మార్చి 21,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కస్తూరిబాయి గాంధీ బాలికల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరం 6వ తరగతిలో 40 సీట్లు,ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపిహెచ్ డబ్లూ నర్సింగ్‌లో 40 సీట్లు,ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 2 సీట్లకు ప్రవేశం ఉందని ఆ పాఠశాల ఎస్ఓ రూపా గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల విద్యార్థులు ఏప్రిల్ 11లోగా ఆన్‌లైన్‌లో ఆప్లై చేసుకోవాలని ఆమె కోరారు.ఆహ్లాదకరమైన వాతావరణంలో,రుచికరమైన బోజన వసతి,ఆటా,పాటాలతో పాటు ఒత్తిడి లేని ఇష్టంతో కూడిన విద్యను నేర్పించబడునని ఆమె తెలిపారు.ఆసక్తి గల విద్యార్థులు ఆధార్ కార్డు,బీయ్యం కార్డు,పుట్టిన తుది దృవీకరణ పత్రాల ఆధారంగా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె అన్నారు.బడిబయట ఉన్న బాలికలకు,తల్లిదండ్రులు లేని ఆనాథ పిల్లలకు ప్రథమ ప్రధాన్యత ఉంటుదని ఆమె తెలిపారు.అన్ లైన్ ద్వారా ఎంపికైన బాలికలకు ప్రవేశం ఉంటుందని ఆమె అన్నారు.సిపారస్‌లకు తావులేదన్నారు.సీటు ఇప్పిస్తామని చేప్పే వ్యక్తులను నమ్మి డబ్బులిచ్చి మోసపోవద్దని ఆమె విద్యార్థినిల తల్లిదండ్రుకు విజ్ఞప్తి చేశారు.

మామిడిమాకులపల్లిలో కర్ణాటక మద్యం స్వాధీనం

లేపాక్షి, మార్చి 21 ప్రభాతవార్త

మండలంలోని మామిడిమాకులపల్లి గ్రామ సమీపంలో గురువారం మోటర్‌సైకిల్‌పై అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సిఐ రాజశేఖర్‌గౌడ్ తెలిపారు. కర్ణాటక నుండి నాలుగు అట్టపెట్టెల్లో టెట్రా ప్యాకెట్లను తీసుకొస్తుండగా వాహనాన్ని తనిఖీ చేయడంతో కర్ణాటక మద్యం పట్టుబడిందన్నారు. దీంతో అక్రమంగా తరలిస్తున్న 192 టెట్రా మద్యం ప్యాకెట్టతో మోటర్‌సైకిల్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సెబ్ సిఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐలు రాంప్రసాద్, కమలాకర్, సెబ్ పోలీసులు రమణ, ఆంజనేయులు, ప్రకాష్, భాస్కర్, వెంకటేశులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే మనందరి భవిష్యత్

సూపర్ సిక్స్ కరపత్రాలతో ప్రచారం చేస్తున్న తమ్ముళ్లు....

డి.హీరేహాళ్, మార్చి 21 ప్రభాతవార్త:

చంద్రబాబునాయుడు సీఎం అయితేనే రాష్ట్ర భవిష్యత్తుతో పాటు మనందరి భవిష్యత్తుకు గ్యారెంటి ఉంటుందని తెదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం డి.హీరేహాళ్ మండల పరిధిలోని మలపనగుడి, హెచ్.సిద్దాపురం గ్రామాల్లో మండల బూత్ కమిటి కన్వీనర్ పాటిల్ మోహన్‌రెడ్డి, తెదేపా శ్రేణులతో కలిసి భవిష్యత్తుకు షూరిటి-బాబు గ్యారెంటి కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి తెదేపా సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలు ఇస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాయదుర్గం నియోజకవర్గం తెదేపా అభ్యర్థి కాలవ శ్రీనివాసులను ఎమ్మెల్యేగా గెలిపించి రాష్ట్రానికి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి చేయాలని ఆయన ఓటర్లకు తెలిపారు. తెదేపా అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్ని రంగాలందు అభివృద్ధి తోపాటు పలు రకాల పరిశ్రమల ఏర్పాటుతో మీ పిల్లలకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత చంద్రబాబునాయుడు తీసుకుంటారని అందరూ పిల్లల భవిష్యత్తు ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా నాణ్యమైన విద్యకు పెద్దపీట వేసి సామాన్యులందరికి విద్యను అందుబాటులోకి తెచ్చి మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడం చంద్రబాబు కే సాధ్యమని ఆయన వివరించారు. అందరం అభివృద్ధి, సుపరిపాలన, సంక్షేమం, సామాన్యుడికి అందుబాటులోకి వైద్యం లాంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని రాయదుర్గం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఇంటింటికి కార్యక్రమంలో ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా ఎంపిటిసిలు మొండి మల్లికార్జున, గంగాధర, మాజీ ఎంపిటిసి రాజు, మాజీ మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మెన్ రామాంజినేయులు, తెదేపా మాజీ మండల కన్వీనర్ మాకాసి వెంకటేశులు, ఆ పార్టీ శ్రేణులు మారెన్న, రాజశేఖర్, సోమన్నగౌడ, నర్సింగ్ నాయక్, దుర్గయ్య, తాయప్ప, బిబిఆర్ హనుమయ్య, రమన్న శ్రేష్టి, శెట్టి తిప్పేస్వామి, బించేబసప్ప, గిరప్పగారి తిమ్మారెడ్డి, వెంకటస్వామి, గోవిందరెడ్డి, రాము, గంట వెంకటేశులు, చెన్నవీర తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

డి.హీరేహాళ్, మార్చి 21 ప్రభాతవార్త:

సీజ్‌చేసిన ఇసుకట్రాక్టర్

మండల పరిధిలోని హీర్థేహాళ్ క్రాస్ వద్ద ఆక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల మేరకు హీర్థేహాళ్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ అనే వ్యక్తికి చెందిన ఇసుక ట్రాక్టర్‌కు ఎటువంటి బిల్లులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ఇసుక ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి సీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎఎస్సై రామోహన్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

గర్భవతులకు అన్నదానం

లేపాక్షి, మార్చి 21 ప్రభాతవార్త

గర్భవతులు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులు, బాలిం తలకు గురువారం లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ అన్నదాన కార్యక్రమా న్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గర్భవతులకు డాక్టర్లు వెంకటచిరం జీవి, రాజ్‌కుమార్‌లు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి పౌష్టికాహార ప్రాధాన్యతతో పాటు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం గర్భవతులు, బాలింతలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశం

కణేకల్లు, మార్చి 21 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని రాయదుర్గం నియోజకవర్గం వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయదుర్గం నియోజకవర్గం అబ్జర్వర్ ఎంఆర్‌సి రెడ్డి, పామిడి వీరరెడ్డి, గౌని ఉపేంద్రరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఆర్‌సిరెడ్డి మాట్లాడుతూ 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి రాయదుర్గం నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో వైయస్ఆర్ కాంనరగెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డిని గెలిపించాలని మండల నాయకులకు దిశ నిర్థేశం చేశారు. అలాగే మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ కుల మత పార్టీ ప్రాంత భేదాలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందించిన ఘనత దేశంలో ఒక్క జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు. బ్రతుకు కార్యకర్త సైనికులగా పనిచేసి వైయస్ఆర్‌సిపి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. అందుబాటులో ఉంటూ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడతానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కణేకల్లు మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి, మాజీ ఎంపిపి ఆలేరు రాజుగోపాల్‌రెడ్డి, జడ్పిటిసి పద్మావతి, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మెన్ ఉషారాణి, మాజీ జడ్పిటిసి నాగిరెడ్డి, బాస్కర్‌రెడ్డి, లోకేస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

18 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరిక

రాయదుర్గం రూరల్, మార్చి 21 ప్రభాతవార్త:

పార్టీలో చేరుతున్న నాయకులను ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి

రాయదుర్గం మండలంలోని మెచ్చిరి గ్రామానికి చెందిన 18 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపి మండల కన్వీనర్ హనుమంతు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. గురువారం తెలుగు దేశం పార్టీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు నివాసంలో సమావేశం ఏర్పాటు చేసి మెచ్చిరి గ్రామానికి చెందిన 18 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడంతో కాలవ శ్రీనివాసులు కండువా వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ స్థానిక నాయకులతో కలిసికట్టుగా పనిచేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ విధివిధానాలు నచ్చి తెలుగుదేశం పార్టీలోకి రావడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ సిద్దప్ప, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి రాజకీయ పార్టీలు సహకరించాలి....ఈఆర్‌ఓ కరుణాకుమారీ

రాయదుర్గం, మార్చి 21 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న ఈఆర్‌ఓ కరుణాకుమారీ.

నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కరుణాకుమారీ పేర్కొన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయ పార్టీలు శాంతిభద్రతలు కపాడటానికి అధికారులతో కలిసి పనిచేయాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పార్టీల పరంగా పోస్టర్లు, కటవుట్లు పెట్టకూడదన్నారు. ఈ విషయంపైన అధికారులు కఠినమైన చర్యలు తీసుకుంటాని, అధికారుల విధులకు ఆటంకం కలిగించకూడదని సూచించారు. ఇంటి ఇంటికి స్టికర్లు అంటించిన వాటిని తొలగించాలన్నారు. రాజకీయ పార్టీలు మీటింగ్‌లు ఏర్పాటు చేసుకోవడానికి లౌడ్‌స్పీకర్ల ఏర్పాటుకు అధికారుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని పేర్కొన్నారు. 85సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దకే ఓటు వేసుకోవడానికి అధికారులు వీలు కల్పిస్తామన్నారు. అది కూడా ఆ ఓటరు ఇష్టపూర్వకంగా ఇంటివద్దనే ఓటు వేయడానికి అంగీకరిస్తేనే అనుమతిస్తామన్నారు. ఈఓటు హక్కుకు 12డి ఫారం పూరించాలని సూచించారు. వీటిపై ఎలాంటి బలవంతం చేయకూడదని రాజకీయ పార్టీలకు సూచించారు. ప్రతి నియోజకవర్గంలో మోడల్ పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామని, ఓటును ఎలా ఉపయోగించుకోవాలో తదితర అంశాలపై 10వ తరగతి పరీక్షలు అయిన తర్వాత యువతకు అవగాహన కల్పిస్తామన్నారు. ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించేటప్పుడు పరిమితంగా పాల్గొనాలని సూచించారు. ఎన్నికల తర్వాత ఈవిఎంలు అనంతపురంలోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, వైసీపీ, సిపిఐ, సీపీఎం తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు...

కళ్లు మూసుకున్న విద్యావాఖ అధికారులు...

పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్

కణేకల్లు, మార్చి 21 ప్రభాతవార్త:

మాట్లాడుతున్న పిడిఎస్‌యూ నాయకులు

మండలం, పట్టణంలో విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్ చేస్తున్నా కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్లలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలఉు చెప్పి ధనార్జనే ధ్యేయంగా విద్య హక్కు చట్టాలను తుంగలోకి తొక్కుతూ ప్రభుత్వ నియమ నిబంధనలను ఏమాత్రం కూడా పట్టించుకోకుండా తమ ప్రైవేట్ పాఠశాలల్లోనే మంచి విద్యాబోధన దొరకుతుందని రాయదుర్గం, కణేకల్లు, డి.హీరేహాళ్, గుమ్మఘట్ట, బొమ్మనహాళ్ ఆయా మండల పరిధి వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారని పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు మల్లెల ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా వారు విలేఖర్లతో మాట్లాడుతూ ఎండకాలం సెలవులు అనంతరం నిర్వహించాల్సిన అడ్మిషన్లు ఇప్పుడే ప్రైవేట్ పాఠశాలల నిర్వహిస్తున్నారన్నారు. ప్రైవేట్ అడ్మిషన్లపై విద్యాశాఖ అధికారులు ఏ మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. కణేకల్లు మండల విద్యాశాఖ అధికారులు ఉన్నారా లేదా అనేది అంతు పట్టడం లేదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు కళ్ళు తెరిచి ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రగతి శీల ప్రజా స్వామ్య విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో ఉద్యమాలతో ప్రత్యక్ష ఆందోళనకు ప్రైవేట్ పాఠశాలలపై దిగుతామని ఈ సందర్భంగా హెచ్చరిక చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్, పిడిఎస్‌యూ నాయకులు విజయ్, చిన్న, నాగరాజు, ప్రశాంత్, విజయ్, భరణి, మల్లెల విజయ్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలో బ్యాట్లు స్వాధీనం

చిలమత్తూరు, మార్చి 21 ప్రభాతవార్త

బ్యాట్లను స్వాధీనం చేసుకున్న దృశ్యం

మండలంలోని కొడికొండ చెక్‌పోస్టు వద్ద ఫ్లయింగ్ స్పాట్ టీం వారు గురువారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆకాషింగ్ అనే వ్యక్తి తన కారులో వంద బ్యాట్లను నాగపూర్‌లో జరుగు క్రికెట్ టోర్నమెంట్‌కు తీసుకెళుతుండగా సరైన పత్రాలు లేనందున బ్యాట్లతో పాటు వాహనాన్ని సీజ్ చేసి తదుపరి చర్యల నిమిత్తం హిందూపురం రిటర్నింగ్ ఆఫీసర్‌కు పంపడం జరిగిందని వారు తెలిపారు.

మాజీ సర్పంచు కుమారుడు మృతి

- మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి ప్రగాఢ సానుభూతి

బెలుగుప్ప, మార్చి 21 ప్రభాతవార్త

నివాళులు అర్పిస్తున్న విశ్వేశ్వర్‌రెడ్డి

మండల పరిధిలో ఆవులన్న గ్రామంలో మాజీ సర్పంచు నారాయణస్వామి కుమారుడు నరసింహులు (35) మృతిచెందారని, ఈ విషయం తెలుసకున్న వెంటనే ఉరవకొండ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, నాయకులు కలిసి అక్కడికి చేరుకుని మృతదేహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి సీఎం రిలీఫ్ ఫండ్ కింద 23 లక్షలు అందజేశారన్నారు. ప్రమాదానికి గురైన సమయం నుంచి గత పది నెలల నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఇంటిలో మృతి చెందారు. ఇతని కుటుంబానికి, పిల్లలకు ఆర్థిక సాయం చేయాలని వారి తల్లిదండ్రులు తెలియజేశారు.

పోలింగ్ బూత్‌లపై శాంతి భద్రతలకు విఘాతం కలిగించే గ్రామాలపై అవగాహన

బెలుగుప్ప, మార్చి 21 ప్రభాతవార్త

శాంతిభద్రతలపై పరిశీలిస్తున్న అధికారులు

మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు హరినాథరావు, ఎంపిడిఓ సుబ్బరాజు, జి.శివ, ఆధ్వర్యంలో మండలంలోని పోలింగ్ బూత్‌లపై శాంతి భద్రతలకు విఘాతం కలిగించే గ్రామాలపై సెక్టో రూరల్ ఆఫీసర్స్ ఎన్నికల ప్రవర్తిన నియమావళిపై సమీక్ష నిర్వహించారు. 2024లో జరిగే ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయసంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తీర్ణ అధికారి మాధవరెడ్డి, వ్యవసాయ అధికారి పృత్యు సాగర్, మండల అడ్మినిస్టేటివ్ అధికారి దామోదరయ్య, ఇంజినీర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పరిపూర్ణానందస్వామికి ఎంపి టికెట్ ఇవ్వాలి

- మైనార్టీ మోర్చా నాయకులు

హిందూపురం టౌన్, మార్చి 21 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

కాకినాడ శ్రీపీఠం వ్యవస్థాపకులు శ్రీపరిపూర్ణానందస్వామికి హిందూపురం ఎంపి టికెట్ ఇవ్వాలని మైనార్టీ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. గురువారం హిందూపురం పట్టణంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు నజురుల్లా, బిజెపి జిల్లా కార్యదర్శి ముంతాజ్, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అమీర్జాన్ తదితరులు మాట్లాడుతూ హిందూపురం ప్రాంతం అభివృద్ధి చెందాలంటే శ్రీపరిపూర్ణానందస్వామి ఎంపిగా గెలవాలన్నారు. ఇటీవల పరిపూర్ణానందస్వామి నిర్వహించిన మెగా జాబ్‌మేళా కార్యక్రమం ద్వారా ముస్లిం మైనార్టీలకు చెందిన యువతీ యువకులు వంద మంది ఉద్యోగాలు పొందారన్నారు. బిజెపి అంటే మైనార్టీలకు వ్యతిరేకం అన్న అపోహను తిప్పి కొట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా 25 లక్షలు కేటాయిస్తే అందులో 14 లక్షలు మైనార్టీలు లబ్ది పొందారని, జలజీవన్ పథకం కింద ఇంటింటికి మంచినీటి కొళాయి, గరీబ్‌కళ్యాణ్ అన్న యువజన పథకం ద్వారా ఐదు సంవత్సరాలు ఉచితంగా రేషన్ బియ్యం, ఆయుష్మాన్ భారత్ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి అనారోగ్యంతో ఆసుపత్రికి వెళితే 5 లక్షల రూపాయల వరకు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఖర్చు భరిస్తుందని ఇలా ఒకటి కాదు చాలా వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరుతోందన్నారు. ప్రధాని నరేంద్రమోడిని మరోసారి ప్రధానిగా గెలిపించుకోవడమే మన ప్రతి ఒక్కరి లక్ష్యంగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా కార్యదర్శి షబ్బీర్, రఫీక్, ఇమ్రాన్, ఇర్ఫాన్, జరినా, షాహినా, సఫియా, తస్మిన్‌భాను, మైనార్టీలు, తదితరులు పాల్గొన్నారు.

కడప జిల్లా ఇన్‌చార్జ్‌గా బాలాజీమనోహర్

హిందూపురం, మార్చి 21 ప్రభాతవార్త

షర్మిలతో బాలాజీమనోహర్

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం హిందూపురం కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాలాజీ మనోహర్‌ను కడప జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్‌గా నియమించినట్లు ఆయన తెలిపారు. విజయవాడలో కడప జిల్లా ఇన్‌చార్జ్‌లు, ఎమ్మెల్యే అభ్యర్థులు, వివిధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకుల

03ATP21_03ATP21.qxd 21-03-2024 PM 11:53 Page 1

విందుకు పిలిచారు...కండువా వేశారు - టిడిపిలోనే మైనార్టీలకు మేలు జరిగింది

ఓబుళదేవరచెరువు, మార్చి 21, ప్రభాతవార్త : ఇఫ్తార్ విందు పేరిటి వైసిపి నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుళరెడ్డి, టిడిపి మైనార్టీ సెల్ నాయకులు మండోజి ఆరీఫ్‌ఖాన్, షాను, షబ్బీర్‌లు ధ్వజమెత్తారు. పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి చెందిన వంద కుటుంబాలు వైసిపిలోకి చేరినట్లు వైసిపి చేసిన అసత్యప్రచారాలను వారు ఖండించారు. బీడుపల్లి మహబూబ్‌బాష, అబ్దుల్ రహిమాన్, ఆరీఫ్‌ఖాన్, గౌస్‌మోదీన్, తబ్రేజ్‌లు వైసిపిలోకి చేరినట్లు వస్తున్న అసత్య ఆరోపణలను ఖండిస్తూ గురువారం మాజీ జడ్పీటిసి పిట్టా ఓబుళరెడ్డి ఆధ్యర్యంలో తిరిగి టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ....

ఉపాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు పవి త్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఒ పుణ్యకార్యంగా భావిస్తారన్నారు. ఇఫ్తార్ విందును వైసిపి నాయకుల కుటిల రాజకీయాలకు వేదికగా ఎంచుకోవడం చాలాభాదాకరం అన్నారు. వైసిపి పార్టీలో ఉన్న వారికే కండువాలు వేసి టిడిపికి చెందిన వంద కుటుంబాల వారు చేరినట్లు చెప్పుకోవడం హాస్యాస్పదం అన్నారు. బలవంతంగానో, బయపెట్టో వేసే కండువాలో ఎంత సేపూ ఉండవని వైసిపి నాయకులు గ్రహించాలన్నారు. ముస్లింలకు ఎం చేశారని వైసిపి పార్టీలోకి వస్తారన్నారు. వైసిపి నాయకుల దౌర్జాన్యాలకు మైనార్టీ సోదరులు ఎంతో మంది ఆత్మహత్య చేసుకున్నార న్నారు. ముస్లింల వ్యతిరేకి జగన్ అన్నారు. టిడిపి హయాంలో ముస్లింల సంక్షేమానికి చంద్రబాబు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశాడన్నారు. ఇమాం, మౌజన్‌లకు వేతనాలు, స్మశాన వాటిక లకు ప్రహరీ గోడలు, రంజాన్ తోఫా, పెళ్లికానుక వం టి పథకాలను అమలు ప్రవేశపెట్టి అమలు చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. టిడిపిలోనే ముస్లిం లకు మేలు జరిగిందని చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం బాగుపడు తుందన్నారు. ఇకనైనా కుటిల రాజకీయాలకు స్వస్తి చెప్పి చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలని హితవు పలికారు. ఈ సమావేశంలో టిడిపి బిసి సల్ రాష్ట్ర కార్యదర్శి జెరిపిటి అంజినప్ప, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు పిట్టా ప్రభాకర్‌రెడ్డి, టిడిపి నాయకులు పిట్టా రాజారెడ్డి, తుమ్మల మహబూబ్‌బాష, సౌదీ నాగరాజు, మద్దులపల్లి శ్రీనివాసులు, అబ్లుహుసేన్, అఖీలా, బత్తినిపల్లి ఆనంద్, ఓబుళపతి తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలోకి చేరిన వారితో నాయకులు

నాణ్యమైన విత్తనాలను సేకరించండి
-జిల్లా జెడిఎస్ సుబ్బారావు

కదిరి, మార్చి 21 ప్రభాతవార్త

వచ్చే ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం రైతులకు సబ్సిడితో పంపిణీ చేసే విత్తన కాయలను నాణ్యమైనవి సేకరించాలని జిల్లా వ్యవసాయ అధికారి వైవి.సు బ్బారావు పేర్కొన్నారు. గురువారం కదిరి మండలంలోని విత్తన ప్రాసెసింగ్ యూనిట్‌లు కార్తికేయ ఆగ్రోసీడ్స్, శివసాయి ఆగ్రోసీడ్స్ కార్యాలయాలను జిల్లా వ్యవసాయ అధికారి వైవి.సుబ్బా రావు, గుటూరు కమిషనరేట్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆప్ అగ్రికల్చర్ శ్రీనివాస ఆచార్యులు పరిశీలించారు. ప్రాసెసింగ్ యూనిట్‌లో లైసెన్సులు, రికార్డులు, గోడౌన్, విత్తన నాణ్య తలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ.. నాణ్యమైన విత్తనాలకు అధిక దిగుబడులు సాధించ వచ్చన్నా రు. ప్రతి రైతుకు ప్రభుత్వం అందించే సబ్సిడి విత్తన కాయలను నాణ్యతగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శివరామకృష్ణ, కదిరి ఏడిఏ సత్యనారాయణ, కదిరి మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి, శివసాయి ఆగ్రోస్ సీడ్స్ ప్రొప్రైటర్ ప్రతాప్‌రెడ్డి, కార్తికేయ ఆగ్రోస్ సీడ్స్ ప్రొప్రైటర్ గంగిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

విత్తనాల నాణ్యతను పరిశీలిస్తున్న జెడిఎస్ సుబ్బారావు

నవరత్నాలతోనే అభివృద్ధి సంక్షేమం
- కార్యకర్తల సమావేశంలో మగ్బుల్ అహ్మద్

కదిరి, మార్చి 21 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాలతోనే రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం వైపు పయనించిందని కదిరి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్. మగ్బుల్ అహ్మద్ పేర్కొన్నారు. గురువారం కదిరి రూరల్ మ ండల పరిధిలోని ఎర్రదొడ్డి పంచాయితీలో అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్య లోవైసీ పీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మగ్బుల్ అహ్మద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో అధికా రంలోకి వచ్చాక 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగ న్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. గతంలో మోసం చేసిన బాబు సూపర్ సిక్స్ పథ కాలతో మరోసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని, మోస పూరిత మాటలను నమ్మవద్దన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాకు ఓటు వేసి తనను కదిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా, జగన్‌ను రెండోసారి ముఖ్యమం త్రిని చేసు కోవాలని తెలిపారు. కార్యక్రమంలోరాష్ట్రప్రధాన కార్యదర్శి వజ్రభా స్కర్‌రె డ్డి, లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ లింగాల లోకేశ్వర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ లింగాల మధుసూధన్‌రెడ్డి, కార్యకర్తలు, నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మగ్బుల్ అహ్మద్

వైసీపీలోకి చేరిన బిజెపి లీగల్ సెల్ కన్వీనర్

కదిరి, మార్చి 21 ప్రభాతవార్త

ప్రముఖ న్యాయవాది బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ వెంకట రామిరెడ్డి గురువారం వైసీపీలోకి చేరారు. రాష్ట్ర పంచాయితీ రాజ్‌శాఖ మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో వైసీపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వెంకట రామిరెడ్డికి మంత్రి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వెంకటరామిరెడ్డి 1999లో అఖిల భారత విద్యా ర్థి పరిషత్‌లో చేరి 2003 నుంచి బిజెపిలో కొనసాగుతు న్నారు. గతంలో తనకల్లు బిజెపి మండల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం బిజెపి లీగల్ సెల్ కన్వీనర్‌గా కొనసాగుతున్నారు. ఇటీవల పార్టీలో నెలకొన్న పరిస్థితులు, జరుగుతున్న పరిణామాలను చూసి ఆవేదనతో పార్టీ పదవికి, సభ్యత్వానికి రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరామన్నారు. కదిరి వైసీపీ అభ్యర్థిమ గ్బుల్ అహ్మద్ విజయం కోసం తనవంతు కృషి చేస్తామన్నారు.

పార్టీ కండువ కప్పి సాదరంగా ఆహ్వానిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

ఆదరించండి అభివృద్ధి చేస్తా
ః- కదిరి వైసీపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహమ్మద్

అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహమ్మద్

తలుపుల, మార్చి21, ప్రభాతవార్తః

ఆదరించండి అభివ ృద్ధి చేసి చూపిస్తానని కదిరి వైసీపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహమ్మద్ పేర్కొ నా న్నరు. గురువారం మండలపరిదిలోని వేపమానిపేట పంచాయితీ గంజివా రిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ ంలో ఇంటింటా తిరుగుతూ మ నం తిరిగి సంక్షేమ పథకాలు పొం దాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే నన్ను ఆదరించి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని తెలి పారు. 14సంవత్సారాల చంద్రబాబు పాలనలో ప్రజలకు చేసిందేమి లేద న్నా రు. ఇంటివద్దకే సంక్షేమ పథకాలు అందించిన మన ముఖ్యమంత్రికి మ రొక సారి అవకాశం ఇచ్చి ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలను అభ్యర్థి ంచా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులురెడ్డి, ఎం పీపి రఫినాయక్, కన్వీనర్ ఫయాజ్, గిరిధర్‌రెడ్డి, సేవాదల్ కార్యదర్శి డి, కె. బాబు, వైసీపి ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నా రు.

గ్రూప్ అడ్మిన్లకు సూచనలు, సలహాలు ఇచ్చిన ఎస్ఐ

అమడగూరు, మార్చి 21 ప్రభాతవార్త

మండలంలోని వివిధ వాట్సా ప్ గ్రూపు అడ్మిన్లకు గురువారం ఎస్ఐ మక్బూల్‌బాష పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రూప్ అడ్మిన్లను పిలిపించి వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రూప్ సభ్యులు అసత్యప్రచారాలు, ఒకరికొకరు రెచ్చిపోతూ మెసేజ్‌లు వాట్సాప్‌లో పోస్టు చేస్తే దానికి అడ్మిన్లదే బాధ్యతగా తీసుకుంటామన్నారు. వారిపై బైండోవర్ నమోదు చేసి కేసు నమోదు చేస్తామన్నారు. ఎలాంటి అసత్యనప్రచారాలను ఎవరూ పోస్టు చేయకుండా గ్రూప్ అడ్మిన్లు బాధ్యత తీసుకోవాలని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ అడ్మిన్లు వార్త రిపోర్టర్ రమణ, ఫోకస్ అనంత రిపోర్టర్ గంగాధర్, విశాలాంధ్ర రిపోర్టర్ లక్ష్మీపతి, సీమ స్రవంతి రిపోర్టర్ సోము, యువతరం రిపోర్టర్ రవీంద్ర, పోలీసు సిబ్బంది, తదితర గ్రూప్ అడ్మిన్లు పాల్గొన్నారు.

ఎస్ఐ మక్బూల్‌బాష

వైసిపి నుండి టిడిపిలోకి భారీగా చేరికలు

టిడిపి పార్టీలోకి సాధరంగా ఆహ్వానిస్తున్న కందికుంట వెంకటప్రసాద్

కందికుంట సమక్షంలో టిడిపి పార్టీలోకి చేరుతున్న ప్రొఫెసర్ రెడ్డప్ప

తనకల్లు, మార్చి 21, ప్రభాతవార్త:

తనకల్లు మండలంలో వైసిపి పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి టిడిపి మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ బాగేపల్లి చలపతి ఆధ్వర్యంలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా కదిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ సతీమణి కందికుంట యశోధ దేవి టిడిపి పార్టీలోకి చేరిన వారికి పార్టీ కండువ కప్పి సాధరంగా ఆహ్వానించడం జరిగింది. టిడిపి మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ బాగేపల్లి చలపతి మాట్లాడుతూ మనం ప్రతి ఒక్కరం సైనికులుగా పనిచేసి కందికుంట యశోధమ్మను అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తనకల్లు మండల నాయకులు మండల కన్వీనర్ రెడ్డి శేఖర్‌రెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్ రెడ్డెప్ప, శ్రీనాథ్, భీమన్ననాయక్, అశోక్, వినోద్, ఈశ్వరమ్మ, కొక్కంటి క్రాస్‌కు చెందిన హజరా, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి పార్టీ ఘన విజయానికి కృషి సాధిద్దాం

నల్లచెరువు, మార్చి 21, ప్రభాతవార్త:

మండల పరిధిలోని తవళం మర్రి గ్రామంలో గురువారం సచివాలయ కన్వీనర్లకు, గృహ సారథులకు మండల వైసిపి నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి విశ్వనాథ్‌రెడ్డి అనిత మాట్లాడుతూ హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయశాంతమ్మ, కదిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్‌అహ్మద్‌ను అత్యధిక మెజార్టితో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాల్లోని ప్రతి ఇంటికి తెలియజేయాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో జరిగిన మంచిని ప్రజలకు వివరించి వైసిపి ఓటు వేసేలా వారిలో చైతన్య తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కార్పోరేషన్ డైరెక్టర్ దశరథరామయ్యనాయుడు, మండల కన్వీనర్ బట్టి హైదర్‌వలి, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్‌రెడ్డి, జేసిఎస్ మండల కన్వీనర్ షమీవుల్లా, రైతులు విభాగం జిల్లా కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, వైసిపి నాయకులు వై.రమణారెడ్డి, ఎం.కృష్ణారెడ్డి, బిఎస్ సెల్ జిల్లా కార్యదర్శి లక్ష్మీపతి యాదవ్, రత్నశేఖర్‌రెడ్డి, శ్రీకంరెడ్డి, హనుమంత్‌రెడ్డి, మదుసూధన్‌రెడ్డి, కరీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బసిరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి

ఎన్నికల కోడ్‌పై పాఠశాల హెచ్‌యంలకు సమీక్ష సమావేశం
-ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎన్నికల కోడ్ పాటించాలి
- తాసిల్దార్ రవికుమార్

ప్రభాతవార్త, మార్చి 21, మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ స్కూల్ ఎంఈఓ కార్యాలయం నందు గురువారం తాసిల్దార్ రవికుమార్, ఎంపిడిఓ రాణెమ్మ, ఎంఈఓ తిరుపాల్‌నాయక్‌ల ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా ఎన్నికల నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని మండల ఎ ర ిది. లోని ప్రధానోపాధ్యాయులతో ఎన్నికల ప్రవర్తన నియమాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్‌ను పటిష్టంగా కచ్చితంగా అమలు చేయాలని, స్కూల్ విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన పథకాల స్టిక్కర్‌లు, సింబల్స్ ఉండకూడదని వాటిని తొలగించాలని, సచివాలయాల పరిధిలో రాజకీయ పార్టీల రంగులు, జెండాలు, హోర్డింగ్‌లు, పోస్టర్లు, స్టిక్కర్‌లు, ఫోటోలు తదితర వాటిని తొలగించే విధంగా సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. రాజకీయ పార్టీల ప్రచారాల్లో వాలంటీర్‌లు, ప్రభుత ్వ సిబ్బంది పాల్గొంటే ఎన్నికల అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న నాయక్

ఎన్నికల కోడ్‌పై సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ రాణెమ్మ

తేదేపా నాయకులతో సమావేశమైన జె.సి ప్రభాకర్‌రెడ్డి

యాడికి, మార్చి 21 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి మండల కేంద్రంలోని చౌడేశ్వరి కళ్యాణమండపంలో గురువారం యాడికి, గుడిపాడు, కమలపాడు, ఉప్పలపాడు, వేములపాడు, నిట్టూరు, చిక్కేపల్లి గ్రామాల పరిధిలోని టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్ని కలకు 53 రోజుల సమయం వుందని నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి తేదేపా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం టి.కొత్తపల్ల, రాయలచెరువు, నగరూరు, తూట్రాళ్లపల్లి, వెంగన్నపల్లి, పుప్పాల, లక్షు ంపల్లి, చందన గ్రామాలకు చెందిన కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు, క్లాస్-1 కాంట్రా క్టర్ చవ్వా గోపాల్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ మాదాల అనిల్, రవికు మార్‌రెడ్డి, రాజశేఖర్, చందన రామాం జినేయులు, వి.ఆది నారాయణ, అనిత, అరుణ, నిట్టూరు సర్పంచు ఈశ్వం ్మ, రాజారెడ్డి, మధు రాజు, నరసింహచౌదరి, నాగముని రెడ్డి, పుప్పాల సర్పంచు దేవేంద్ర, రాము నాయక్, నరసింహులు, భయపురెడ్డి, సూర్య నారాయణ, రామ చంద్రారెడ్డి, తాండ్ర విక్రమ్, గండికోట లక్ష్మణ్, వెంకటేష్, బాలచంద్ర, శుభాష్ చంద్ర, డేవిడ్, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మండల కన్వీనర్ రుద్రమనాయుడు

తేదేపాతోనే సంక్షేమం - జె.సి అశ్మిత్‌రెడ్డి

గ్రామంలో పర్యటిస్తున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, మార్చి 21 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీతోనే సంక్షే మం సాధ్యమని ఆ పార్టీ తాడి పత్రి నియోజ ్వర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగం గా గురువారం ఆయన మండల ంలోని యర్రగుంటపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా జె.సి అశ్మిత్‌రెడ్డి ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాల గురిం చి ప్రజలకు వివరిస్తూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపి ంచాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, జె.సి అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పుట్లూరు, మార్చి 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఓబుల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. ఈ నెల 31వతేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 21వతేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు. కావునా ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు.

ప్రిన్సిపాల్ ఓబుల్‌రెడ్డి

శేషవాహనంపై దర్శనమిచ్చిన శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి

యాడికి, మార్చి 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వెలసిన శ్రీలక్ష్మీచెన్నకేశస్వామి బ్రహ్మో త్సవాల్లో భాగంగా గురువారం స్వామివారు శేషవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉద ్యం అర్చకులు స్వామివారికి గంగాహారణం, బలిహరణాలు, ఆరాధన, సహస్రనామ పూజ విశ్వరూప సందర్శన, మహామంగళహారతి, మంత్ర పుష్పాల సమర్పణ, తీర్థప్రసాద వితరణ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం భక్తులు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి శేషవాహనంపై పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

నేడు శ్రీసీతారాముల కళ్యాణం

యాడికి, మార్చి 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీరామనగర్ ఆసుపత్రికాలనీలో వెలసిన ఆలయంలో గురువారం శ్రీసీతారాముల కళ్యాణం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాలల్లో భాగంగా గురువారం అర్చకులు ప్రాతఃకాలపూజ, అభిషేకాలు, అర్చనలు, రామాయణం పారాయణం, విష్ణుసహస్రనామపారాయనం, మహాగణపతి హోమం, సుదర్శన హోమం, శ్రీలక్ష్మీనారాయణ హోమం, నవగ్రహ హోమం, మంత్రపుష్పము, మహామంగళహారతి, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. శుక్రవారం శ్రీసీతారాముల కళ్యాణం నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం హాజరైన భక్తులకు అన్నదా న కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కావునా భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

బాబుతోనే భవిష్యత్తు సాధ్యం
ః-మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కందికుంటకు హారతి పడుతున్న మహిళ

తలుపుల, మార్చి21, ప్రభాతవార్తః

మన రాష్ట్ర భవిష్యత్తు మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబుతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. గురువారం మండలపరిదిలోని సబ్బనగుంతపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కదిరి తెలుగుదేశం నియోజక ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట యశోదమ్మకు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర ్వహించారు. వైసీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రంలో పరిస్థితులు దారుణంగా మారిపోయాయన్నారు. సంక్షేమం తప్ప అభివృద్ధి చేసిన పాపాన పోలేదన్నారు. భవిష్యత్తు, బావితరాలు బాగుపడాలంటే టీడీపి అధినేత చంద్రబాబు నాయుడిని ముఖ్య మంత్రిని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ రామక్రిష్ణారెడ్డి, మండల కన్వీనర్ ముబారక్, కార్యదర్శి జయచంద్ర ,బార్గవరెడ్డి, శ్రీనివాసులు, సుదర్శన్‌రెడ్డి, ఓబుళరెడ్డి, గంగరాజు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేశఖండన కార్యక్రమానికి హాజరైన రమేష్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, మార్చి 21 ప్రభాతవార్త

మండలంలోని హాజీవలి దర్గాలో గురువారం జరిగిన కేశఖండన కార్యక్రమానికి వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు వున్నారు.

కార్యక్రమానికి హాజరైన రమేష్‌రెడ్డి

లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం

యాడికి, మార్చి 21 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్ర మంలో గురువారం అన్న దాన కా ర్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ద్వారక శిల్క్ శారీ వారి ఆధ్వర్యంలో శీలం వెంకట స్వామి 5వ వర్ధంతిని పురస్కరించుకుని వారి కుటుంబసభ్యులు అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవిందమ్మ, శ్రీనివాసులు, అనూష, వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు భోజనం వడ్డించిన దృశ్యం

వైకాపా నాయకుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం

యాడికి, మార్చి 15 ప్రభాతవార్త

మండలంలోని కూర్మాజీపేట, పచ్చారుమేకలపల్లి గ్రామాల్లో గురువా రం యువనాయకులు కేతిరెడ్డి హర్షవ ర్ధన్‌రెడ్డి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిం చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్న విధానాన్ని వివరించారు. ఈ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఎమ్మెల్యేగా కేతిరెడ్డి పెద్దారెడ్డి ని, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని ఈ సందర్భ ంగా ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి వెంకట రామిరెడ్డి, బాల రమేష్ బాబు, తలారి నాగేష్, ఉపసర్పంచు ప్రవీణ్, తలారి శివయ్య, చందన వెంకటరామిరెడ్డి, శివ, రవితేజ, రామసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న హర్షవర్ధన్‌రెడ్డి

టిడిపి :తేదేపాను గెలిపించండి - జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, మార్చి 21 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో తేదేపాను గెలిపించాలని ఆ పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి ప్రజలను కోరారు. గురువారం పట్టణంలోని ఏటిగడ్డపాలెం, బంకమడివీధి, పోరాటకాలనీ, పాతకోట ప్రాంతాల్లో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార

బుల్లితెరపైకి మైత్రీ మూవీ మేకర్స్ - మా అన్నయ్య మార్చి 25న ప్రారంభం

అనంతపురం, మార్చి 21 ప్రభాతవార్త బ్యూరో

ఆసక్తికరమైన మలుపులు, ఆకట్టుకునే కథలతో సాగే సీరియల్స్‌ను అందిస్తున్న జీ తెలుగు మరో సరికొత్త సీరియల్స్‌ను తన అభిమాన వీక్షకులకు అందించే ందుకు సిద్ధమైంది. అన్నా చెల్లెళ్ల అనుబంధం, కుటుంబ నేపథ్యంలో సాగే ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ మా అన్నయ్య, ఈ సీరియల్‌లో అన్నా చెల్లెళ్ల మధ్యనున్న అనుబం ధం, ప్రేమ, బాధ్యతలు, అనురాగాలను కొత్తకోణంలో చూపించనున్నారు. అనూహ్యమైన కథతో రానున్న మా అన్నయ్య మార్చి 25న సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటలకు, మీ జీ తెలుగులో ప్రారంభం కానుంది. ఈ షో గ్రాండ్ లాంచ్, దాని కథాంశం గురించి జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్ అనురాధ గూడూరు మాట్లాడుతూ.. మా అన్నయ్య సీరియల్ కథ గంగాధర్ జీవితం చుట్టూ తిరుగుతుంది. ప్రముఖ నటుడు గోకుల్ మీనన్ గంగాధర్ పాత్రలో కనిపించనున్నారు. చిన్న వయసు నుంచే తన చెల్లెళ్ల బాగోగులు చూసుకునే బాధ్యతను తీసుకున్న ఒక అన్న య్య కతే మా అన్నయ్య, ఒక మధ్య తరగతి కుటుబంలో తోబుట్టువుల మధ్య బంధాన్ని మా అన్నయ్య సీరియల్ కళ్లకు కట్టినట్లు చూపించనుంది. కుటుంబ నేపథ్యంలో సాగే కథతో రూపొందుతున్న ఈ సీరియల్ ప్రేక్షకుల అంచనాలను మించి వినోదం పంచేందుకు సిద్ధమవుతోంది. ఈ సీరియల్ ప్రారంభం సందర్భంగా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు మాట్లాడుతూ.. వెండి తెరపైనే కాకుండా బుల్లి తెర ప్రేక్షకులకు వినోదం పంచడంలో బాగమవుతున్నందుకు సంతోషంగా ఉంది అన్నారు.

మా అన్నయ్య పోస్టర్

ఘనంగా రామ్‌చరణ్ జన్మదిన వేడుకలు

అనంతపురం, మార్చి21 ప్రభాతవార్త

నగరంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో వున్న శ్రీఆంజనేయస్వామి ఆలయంలో సినిమా హీరో గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురు వారం ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని అభిమానులు నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్‌చరణ్ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు ఇమామ్‌హుస్సేన్ మాట్లాడుతూ అఖిల భారత చిరంజీవి యువత పిలుపు మేరకు చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షుడు పి.భవాని రవికుమార్ సూచనల మేరకు ఈ జన్మదిన వేడుకలను రామ్‌చరణ్ అభిమానులు జిల్లా వ్యాప్తంగా తమదైన శైలిలో నిర్వహించి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. అదేవిధంగా అభిమానులు తమవంతు ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, తమ హీరో రామ్‌చరణ్ భవిష్యత్‌లో మరింత ఉన్నతస్థితికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించాడు. ఈ కార్యక్రమంలో సీనియర్ చిరంజీవి అభిమానులతో పాటు చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు చలపతితో పాటు కూరగాయల లక్ష్మీప్రసాద్, జగదీష్, షామీర్, జె.కె. రమేష్, గోపాల్‌తో పాటు రామ్‌చరణ్ అభిమాన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వరుణ్, జిల్లా కార్యదర్శి అక్కి రాజు సాగర్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి గణేష్, నగర ఉపాధ్యక్షుడు చిన్నా, కార్యదర్శి సాయి, నగర ప్రధాన కార్యదర్శి చిరుతో పాటు నాయకులు ఆరీఫ్, లోకేష్, చరణ్, సాయిచరణ్, జయరాం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి గుడి వద్ద రామ్‌చరణ్ జన్మదిన వేడుకలు నిర్వహించిన అభిమానులు

సిండికేట్‌నగర్‌లో తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రారంభం

అనంతపురం రూరల్,మార్చి21ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ సిండికేట్‌నగర్‌లో యాదవ సాధికారిక సమితి రాష్ట్రాడు నియోజకవర్గ అధ్యక్షులు బిల్లా నాగరాజు నివాసం సమీపంలో గ్రామ కన్వీనర్ బద్దెల మంజునాథ్,మండల,గ్రామ నాయకులతో కలసి గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయంను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని టిడిపి నాయకులు సమావేశం నిర్వహించుకోవడం కోసం గ్రామంలో టిడిపి నాయకులు అందరం కలసి సిండికేట్ నగర్‌లో నూతన పార్టీ కార్యాలయంను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. జరిగే ఎన్నికల్లో రాష్ట్రాడు నియోజక వర్గం లో పరిటాల సునీతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించడం కోసం నాయకులంతా కలిసికట్టుగా పనిచేస్తు ప్రతి గ్రామంలో సూపర్ సిక్స్ కార్యక్రమం నిర్వహిస్తు ఆ పథకాలను ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. వైసిపి ప్రభుత్వం అవినీతి అరాచకలతోనే పాలన సాగి చిందన్నారు. ఈ ఎన్నికల్లో వైసిపిని సాగనంపడానికి ప్రజలందరు సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్య క్రమంలో మండలం కన్వీనర్ సూ ర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పాముర్రాయి రఘు, మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్, మాజీ ఎంపిటిసి సర్దానప్ప, వివిధ సంఘాల అధ్యక్షులు నారాయణస్వామి, ఓబుళపతి, అంజినేయులు, బుల్లెట్ రఫి, నాయకులు రమ ణారెడ్డి, ఎర్రిస్వామి, ఆది నారాయణ, వీరేష్,బద్దెల మహేష్, రాజేష్, రమేష్,మల్లికార్జున, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన గ్రామ టిడిపి కార్యాలయంను ప్రారంభించిన నాయకులు

ఉమ్మడి అనంతపురం జిల్లాను ఐటి హబ్‌గా మార్చేందుకు యువకుడు కృషి

- హిందూపురం పార్లమెంట్ ఎంపి అభ్యర్థి రేసులో ఆత్మకూరు వాసి సుబ్బర హరికృష్ణ

ఆత్మకూరు మార్చి 21 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాను ఐటీ హబ్‌గా తీసుకురావాలన్న సంకల్పం,రాజకీయంగా ఎదిగితే జిల్లాను సుభిక్షంగా చేస్తూ,అనంతపురం, సత్యసాయి జిల్లాలను ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లాలన్నది తన లక్ష్యమని సుబ్బర హరికృష్ణ పేర్కొన్నారు.చిన్నప్పటి నుంచి పేద కుటుంబం,తండ్రి వ్యవసాయం చేస్తూ కుటుంబ పోషణ చూస్తూ అప్పుల ఊబిలో కూరుకుపోయాడు.ఎలాగయిన మంచి చదువులు చదివి కుటుంబానికి అండ గా నిలవాలని తాపత్రాయపడ్డారు.ఈ ప్రయాణంలోనే మరింత ఆలోచించి తన లాంటి పేద కుటుంబాలను అదుకోవాలన్నది లక్ష్యంగా మలచుకున్నాడు సాఫ్ట్‌వేర్ ఇంజనీరు సుబ్బర హరికృష్ణ.చదువులు పూర్తి అయిన వెంటనే అప్పుల నుంచి బయటపడేందుకు ఉద్యోగం చేశాడు. స్థిరపడిన వెంటనే మంచి సంస్థలో లక్షల రూపాయల ప్యాకేజీ.విదేశాల్లో ఉద్యోగం వచ్చినా వెళ్లలేకపోయాడు. చదువులు పూర్తి చేసి ఏమి చేయాలో తెలియక ఎంతో మంది యువకులు దిగువన ఉన్న ఉద్యోగాలు చేస్తున్న వారిని చూస్తా యి కంటి చలించిపోయాడు. అలాంటి వారికి శిక్షణ, నైపుణ్యతను తీసుకువచ్చి ఉద్యోగాల్లో దిశానిర్దేశం చేస్తూ నేడు వేలమంది యువకులకు ఉద్యోగాలను కల్పిస్తున్నాడు ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన యువకుడు సుబ్బర హరికృష్ణ బెంగుళూరుకి అత్యంత సమీపంలో ఉన్న అనంతపురానికి ఐటీ హబ్ తీసుకురావడమే తన లక్ష్యం అన్నారు.

ఃసుబ్బర హరికృష్ణ విద్యా విశేషాలు : ఆత్మకూరు చెందిన సుబ్బర హరికృష్ణ 2006లో నెల్లూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ పూర్తి చేసి తన మొదటి క్యాంపస్ ఇంటర్వ్యూలో ఉద్యోగాన్ని సాధించాడు.ఉద్యోగం వచ్చినా సాఫ్ట్‌వేర్ ఆసక్తితో మరిన్ని కోర్సులు పూర్తి చేశాడు. అలిండియా స్థాయిలో గేట్ పరీక్షలో 1600 ర్యాంక్ సాధించి ఎన్ఐటీ, ఎంఐటీలో ఎంటెక్ చేరడానికి అర్హత సాధించాడు.కాని కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎంటెక్ వైపు వెళ్లకుండా,ఉద్యోగానికి వెళ్లాడు. బెంగళూరులోని ఓసంస్థలో రూ.4.20 లక్షల ప్యాకేజ్‌తో 3 సంవత్సరాలు విధులు నిర్వహించారు.తరువాత అమెరికాలో ప్రముఖ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా 31 లక్షల ప్యాకేజీతో విదేశాల్లో విధులు నిర్వహిస్తూ, లక్షల సంపాదన వద్దనుకొని తన దేశానికి,పుట్టిన గ్రామానికి ఏదైనా చేయాలన్న లక్ష్యంలో స్వాప్ట్వేర్ ఉద్యోగం చేస్తూ ,బెంగుళూరులో ఉండిపోయారు. హిందూపురం పార్లమెంట్ ఎంపి అభ్యర్థిగా తెదేపా నుంచి బరిలోకి దిగేందుకు సుబ్బర హరికృష్ణ ప్రయత్నాలు చూసున్నాడు.ఇప్పటికే తెదేపా యువనేత నారా లోకేష్‌తో పాటు, హిందూపురం పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల తెదేపా సమన్వ యకర్తలతో సమావేశాలు నిర్వహించడంతోపాటు వారిని కలిసి తనకు ఉన్నటువంటి ఆలోచనలను వివరించారు.ఉమ్మడి అనంతపురం జిల్లాలకు సాఫ్ట్‌వేర్ సంస్థలను తీసుకొచ్చి స్థానికంగా ఉన్న ఎంతో మంది నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తన లక్ష్య ంగా ఎంచుకున్నట్లు అందరికీ తెలియజేశామన్నారు.తన అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేయాలంటే ఆర్థికంగా ఉండడంతోపాటు,రాజకీయంగా ఉంటే మరింత సులువు అవుతుందని అభిప్రాయపడ్డారు.వెంటనే తెదేపా అధిష్ఠానాన్ని కలిసి తన నిర్ణయాన్ని వివరించాడు.ఇప్పటికే హిందూపురం ఎంపి అభ్యర్థిగా సుబ్బర హరికృష్ణ ఎంపిక చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమా చారం.కురుబ సమాజిక వర్గానికి చెందినవాడు కావడంతో ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా కురుబ సంఘం నాయకులను సమన్వయం చేసుకుంటూ ముం దుకు వెళుతు న్నాడు. కురుబ సంఘం నాయకులు రాజకీయంగా పూర్తిస్థా యిలో మద్దతు తెలిపేం దుకు సిద్ధంగా ఉన్నట్లు విశ్వనీయ సమాచారం. తెదేపా అధిష్ఠానం తనకు ఎంపి సీటు ధృవీకరిస్తే తప్పకుండా అనంత పురం,సత్యసాయి జిల్లాలను మరో ఐటీ హబ్‌గా చేయుటకు కృషిచేస్తానని సుబ్బర హరికృష్ణ పేర్కొన్నారు.

పెనుగొండ తెదేపా ఇన్చార్జ్ సబితమ్మను కలిసిన సుబ్బర హరికృష్ణ

సుబ్బర హరికృష్ణ

వైసీపీలో చేరిన బిజెపి మహిళా నేత విశాలరెడ్డి

అనంతపురం సిటీ, మార్చి 21 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు బిజెపి మహిళా నేతలు గురువారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. బిజెపి మహిళా యువ మోర్చ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి, బేటి బజావో.. బేటి పడావో.. జిల్లా కన్వీనర్ కూలూరు విశాలరెడ్డి ఆధ్వర్యంలో పలువురు మహిళలతో కలిసి ఆమె ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి వీరికి వైసీపీ కండువాలను కప్పి వీసీపీలోకి ఆహ్వానించారు. వైసీపీలో సముచిత స్థానం కల్పిస్తామని వారికి భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా వ ఇశాలారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధిలో పయనిస్తోందని కొనియాడారు. సంక్షేమ కార్యక్రమాలతోపాటు రాజకీయ పదవుల్లో మహిళలకు ప్రాధాన్య త ఇస్తున్న ఘనత ముఖ్యమం త్రికి మాత్రమే దక్కుతోంద న్నారు. అదే విధంగా అర్బన్ నియోకవర్గంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో గతంలో ఎన్నడూ లేని రీతిలో నగర అభివృద్ధి జరుగుతోం దన్నారు. నగర అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషికి, సీఎం అందిస్తున్న సహకారానికి తాను వైకాపాలో చేరుతున్నాన్నారు. వైసీపీ గెలుపుకు తన వంతు కృషి చేస్తానని ఆమె ఈసందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా నేతలు పాల్గొన్నారు.

వైసీపీలో చేరుతున్న బిజెపి మహిళా నేత విశాలరెడ్డి

టిడిపి తోనే బడుగు బలహీనవర్గాల అభివృద్ధి రాష్ట్ర కార్యదర్శి రామలింగారెడ్డి

బుక్కరాయసముద్రం మార్చి 21 ప్రభాతవార్త

టిడిపి తోనే బడుగు బలహీనవర్గాల కుటుంబాల అభివృద్ధి చెందుతాయని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కె.రామలింగారెడ్డి అన్నారు. గురువారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని గౌరయ్య కొట్టాల్లో బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారితోపాటు ముఖ్యఅతిథులుగా జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు పసుపుల హనుమంతురెడ్డి,జిల్లా అదికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్ బాబు ,మండల కన్వీనరు అశోకుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతుంది,ఎక్కడచూసిన అవినీతి అక్రమాలు భూదందాలు,మహిళలపై అత్యాచారాలు జరుగుచున్నాయి.ఈ రాక్షసన్ని ఇంటికి సాగనంపాలంటే ఓటు అనే ఆయుధంతో బుద్ధిచెప్పాల న్నారు. అనంతరం కాలనిలో ఇంటింటికి తిరిగి బాబు సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఇందులో యువ తకు 20 లక్షల ఉపాది అవకా శాలు లేదా నెల కు రూ,3000 నిరుద్యోగ భృతి,బడికి వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ,15000,ప్రతి రైతుకు ఏటా రూ,20,000 ఆర్థిక సహా యం, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకే నెలకు రూ,1500 లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి బండారు శ్రావణీశ్రీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు టిడిపి నాయకులు లక్ష్మి నారాయణ, ఎస్.నారాయణస్వామి, ఓబులపతి, జింకా శివా, అవిలి గొండ శివా,రామ చంద్ర,సన్నా,మాజి ఎంపీటీసీ చెరుకూరి నారాయణస్వామి, సోము తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

శ్రీ భోగేశ్వరస్వామి హుండీ లెక్కింపు

పామిడి, మార్చి 21 ప్రభాతవార్త

విజయవాడ దేవాదాయశాఖ కమీషనర్ ఉత్తర్వులను అనుసరించి గ్రూపు దేవస్థానములు గార్లదిన్నె కార్యనిర్వాహణాధికారి బాబు ఆధ్వర్యంలో గురు వారం శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయంలోని హుండీని లెక్కించారు. గత ఏడాది 20 డిసెంబర్ 2023 నుండి 21 మార్చి 2024 మధ్యకాలంలో భక్తాదులు స్వామి వారికి సమర్పించుకున్న కానుకలను లెక్కించగా రూ. 96666 లు వచ్చినట్లు దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ మురగళీ దర్‌గుప్తా తెలిపారు. ప్రతిఏటా మహాశివరాత్రి పండుగ తరువాత హుండీని లెక్కించటం ఆనవాయితీగా వస్తుందని ప్రస్తుతం విజయవాడ దేవాదాయశాఖ కమీషనర్ ఉత్వర్వులను మేరకు కేవలం 2 నెలల కాలానికే హుండీని లెక్కిం చటం జరిగిందన్నారు. భక్తుల కోరికలను తీర్చే కొంగు బంగారంగా పిలువ బడుతున్న శ్రీ భోగేశ్వరస్వామిని దర్శించుకునేందుకు దేవాలయానికి తరలి వస్తున్న భక్తులు పూజలు చేపట్టి స్వామి వారికి హుం డీలో కానుకలను సమ ర్పిస్తారని ఈక్రమంలో హుండీ ద్వార వచ్చిన కానుకలను లెక్కించి వచ్చిన మొత్తాన్ని దేవాలయ బ్యాంకు ఖాతాలో జమ చేయటం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈకార్యక్రమంలో దేవాలయ పాలకమండలి సభ్యులు కే.నారాయణస్వా మి, యంగమ్మ, అర్చకులు రాము స్వామి, చంద్రస్వా మి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయ హుండీని లెక్కిస్తున్న దృశ్యం.

ఘనంగా మనముల, యనముల వివాహ వేడుకలు

- నూతన వధువరులను ఆశీర్వదించిన తేదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి

కూడేరు, మార్చి 21 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని కూడేరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మనముల నారాయణస్వామి, మనముల సర్దానమ్మ ఏకైక కుమార్తె సరస్వతి అను పెళ్లి కుమార్తె, పెండ్లి కుమారుడైన ఆత్మకూరు గ్రామ నివాసులైన యన మల సద్దానమ్మ, నాగరాజు, వీరి కుమారుడైన పెళ్లి కుమారుడు మురళీ వీరి వివాహము ఆత్మకూరు మండలం పంపునూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో గురువారం ఘనంగా వివాహ వేడుకలు జరిగాయి. నూతన వధు వరులను ఆశీర్వదించడానికి తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ శ్రీధర్ చౌదరి, కూడా సర్పంచు మీనుగ లలితమ్మ, భర్త ఈశ్వరయ్య హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కూడేరు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జి.శివయ్య, జయప్రకాష్‌గౌడ్, బొమ్మినేని శ్రీధర్, గొల్ల వెంకటేష్, బొమ్మినేని ఎర్రిస్వామి, గెండి రామాంజి, ముత్యాలు, ఎర్రిస్వామి తదితర మండల తెదేపా నాయకులు పాల్గొన్నారు.

నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న శ్రీధర్‌చౌదరి

అనంతపురంలో వాలెంటీర్ల ఎన్నికల ప్రచారం

- ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు ఉల్లంఘన
- ఆర్డిఓకు ఫిర్యాదు

అనంతపురం అర్బన్, మార్చి 21 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోకవర్గంలో వైసీపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డితో కలిసి వాలెంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. 27, 28వ డివిజన్‌లోని వాలెంటీర్లు వైసీపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా ఇంటింటికి తిరుగుతూ ఓ ట్లు వేయమని ప్రజలను కోరారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ కఠినమైన నిబంధనలు అమలుచేస్తున్న, వాలెంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన రాదని ఆదేశాలు ఉన్న నిబంధనలను పాటించకుండా వాలెంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పై విమర్శలు వ్యక్తమవు తు న్నాయి. అనంతపురం అర్బన్ టిడిపి నాయకులు గురువారం ఆర్డిఓకు వాలెంటీర్లపై ఫిర్యాదు చేశారు. వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ వినతి పత్రం అందించారు. వాలెంటీర్ల వివరాలు వారి ఫోటోలతో సహా అందిం చారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్‌గౌడ్, వన్నూరప్ప, ముక్తియార్, బోయ పాటి బాలప్ప, శ్రీకాంత్, చెరుకు తోటపవన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డిఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సంక్షేమ పథకాలతో ఇంటింటా ఆనందం ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

బుక్కరాయసముద్రం, మార్చి 21 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మ్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఇంటింటా ఆనందగా ఉన్నారని ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు అన్నారు. గురువారం బుక్కరాయ సముద్రం పంచాయితీ పరిదిలోని వీరభద్రకాలని, గిరిప్రసాద్ నగర్, భాగ్యనగర్‌లో వీరాంజనేయులు తోపాటు జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ,ఆర్టీసీ జోనల్ పర్సన్ మాల్యవంతం మంజుల,వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యతో కలసి కాలనీల్లో పర్యటించారు.ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు.ఐదు సంవత్సరాల్లో జగనన్న ప్రభుత్వంలో పొందిన లబ్దిగురించి ప్రజలు తెలియజేస్తున్నారు.రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటువేయాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మ్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో బడుగు బలహీన వర్గాలవారి జీవితాల్లో ఆనందం చూస్తున్నారు.ప్రజల అభిమానం చూస్తుంటే మరొకసారి జగనన్న ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీ కరణ చేయడం ఖాయమన్నారు.టిడిపి పార్టీ పొత్తులతో మోసం చేయడానికి వస్తుందని ప్రజలు వారిని నమ్మెపరిస్థితుల్లో లేరన్నారు.ఎమ్మెల్యే,ఎంపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. భాగ్యనగర్‌కు చెందిన తల్లిదండ్రులు లేని అనాద పిల్లలైన పద్యావతి కి వివాహంకొరకు 20,000ల రూపాయలు ఆలూరు రమణరెడ్డి ఆర్థిక సహాయంచేశారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు వైసీపీ మండల ఇన్‌చార్జి ఆలూరు రమణరెడ్డి,జడ్పిటీసీ నీలం భాస్కర్,సర్పంచు పార్వతి,ఎంపీటీసీ బుల్లే సుజాత,బుల్లే రాజ,జెసీఎస్ మండల కన్వీనరు పసులూరు బయపరెడ్డి,సాకే లక్ష్మినారాయణ,ఎంపీటీసీ శివారెడ్డి,ఎస్వీసెల్ మండల కన్వీనరు వరికూటి కాటమయ్య,రోటరీపురం గంగరాజు,జంతులూరు రామ్మోహన్‌రెడ్డి,పూల నారాయణస్వామి, కాలవ నారాయణస్వామి, పురుషోత్తం,అంకె నాగరాజు,చంద్రమోహన్,గాంధీనగర్ ప్రసాద్‌తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాలనిలో పర్యటిస్తున్న ప్రజాప్రతినిదులు వైసీపీ నాయకులు

స్వీప్ అవగాహన కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, మార్చి 21 ప్రభాతవార్త

అనంతపురం టౌన్ స్థానిక ఎన్‌జిఓ హోంలో వయోవృద్ధులకు ఎలక్షన్ సంబంధించి స్వీప్ అవగాహన కార్యక్రమం నిర్వహించి ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారు వయోవృద్ధుల సౌకర్యార్థం కోసం పోలింగ్ కేంద్రాల్లో తీసుకొం టున్న చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రా, వయోవృద్ధుల సంక్షేమశాఖ, అనం తపురం అధ్యఓతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పెన్షనర్ అసోషియేషన్ ప్రతినిధులు, వయోవృద్ధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

డిఎస్సీ పరీక్షలను ఎన్నికల ఫలితాల అనంతరం నిర్వహించాలి

అనంతపురం న్యూటౌన్, మార్చి 21 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మార్చి 30వ తేది నుంచి ఏప్రిల్ 30 తేది వరకు నిర్వహించదలచిన డిఎస్సీ పరీక్ష తేదీలను రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల పోలింగ్‌తో పాటు ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత తేదీలను ఖరారు చేసే విధంగా ఏపి స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌నకు ఆదేశాలు జారీ చేయాలని కేంద్ర, ఎన్నికల ప్రధాన అధికారి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కు మార్ మీనకి మెయిల్ ద్వారా, బహిరంగ లేఖ ద్వారా విన్నవించినట్లు హిందీ సేసవా సదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయీ మెంట్ అండ్ వెల్ఫేర్ అసోషియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ గైబువల్లి తెలిపారు.

మాట్లాడుతున్న గైబువల్లి

రేపు జిల్లాకు విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ రాక

అనంతపురం న్యూటౌన్, మార్చి 21 ప్రభాతవార్త

రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ శనివారం జిల్లాకు వస్తున్నట్లు ఆయనే స్వయంగా జిల్లా విద్యాశాఖ, జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారులకు సమాచారం అందించారు. ఆయన ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌లో శనివారం ఉదయం 6ః15 గంటలకు జిల్లాకు చేరుకుంటారు. జిల్లాలో పాఠశాలలు, కళాశాలలను సందర్శిస్తానని ఆయనే స్వయంగా తెలియజేశారు. అదే విధంగా ప్రస్తుతం 13 మంది అంధ విద్యార్థులు పదో తరగతి పరీక్షలు ఏ జిల్లాలో రాస్తున్నారని రెండు రోజుల క్రితం ఆయనే స్వయంగా డీఈవోకు ఫోన్ చేసి తెలుసుకోవడం జరిగింది. అంధ విద్యార్థులు అనంతపురం జిల్లాలోనే పరీక్షలు రాస్తుండటంతో ఆ విద్యార్థులు పరీక్షలు రాస్తున్న ప్రాంతానికి వెళ్ళి పరిశీలన చేయనున్నట్లు సమాచారం. ఆ తర్వాత ఆయన ఏ పాఠశాలకు, ఏ కళాశాలకు వెళ్తారో తెలియక విద్యాశాఖ అధికారులు డీవైఈవోలు, ఎంఈవోలు, హెచ్ఎంలు, టీచర్లు, కార్యాలయాల ఉద్యోగులను అప్రమత్తం చేశారు. అలాగే ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా అధికారులు కూడా ప్రిన్సిపాల్స్, లెక్చరర్లను అప్రమత్తం చేశారు.

మాదిగ కార్పోరేషన్ చైర్మ